ప్రభాత సూర్య

www.suryaa.news

తెలుగు జాతీయ దిన పత్రిక

వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 20 మే 2025 సంపుటి: 01, సంచిక : 17

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు

మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ.20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. ”రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది”


విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య www.suryaa.news




## టర్కీ సంస్థ సెక్యూరిటీ క్లియరెన్స్ పునరుద్ధరణకు కేంద్రం నిరాకరణ

- సెలెబి చేసిన విజ్ఞప్తితో కేంద్రం విభేదించింది
- జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైకోర్టుకు వెల్లడి
- ప్రస్తుత పరిస్థితిలో సెక్యూరిటీ క్లియరెన్స్‌ను పునరుద్ధరించలేమని వివరణ

3



## రేపు భారీ వర్షాలు!

- 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- నేడూ అక్కడక్కడ పడే చాన్స్
- వడదెబ్బతో ఇద్దరి మృత్యువాత

2

# నాడు బేడీలు.. నేడు వెలుగులు

## బీఆర్ఎస్ హయాంలో పోడు భూములివ్వమంటే దాడులు

- మేం భూములు పంచడమే కాక ఉచిత సోలార్ పంపుసెట్లు ఇస్తున్నాం
- కడుపు నిండా విషం ఉన్న వారికి సర్కారు చేసే మంచి కనిపించదు
- లబ్ధిదారులకు గుర్తుంటే చాలు.. సోషల్ మీడియా సన్నాసుల లెక్కేందు
- రూ.12,600 కోట్లతో 2.70 లక్షల మంది రైతులకు
- ఇందిర సౌర గిరి జలవికాసం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్ జిల్లా మాచారంలో జలవికాసం పథకం ప్రారంభం
- మంత్రులతో కలిసి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి సీఎం

సూర్య మహబూబ్‌నగర్/నాగర్‌కర్నూల్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు బేడీలు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేడు అదే పోడు రైతులకు తాము భూములు పంచడమే కాకుండా.. ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇచ్చి పండ్లతోటలు పెంచే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం రూ.12,600 కోట్లతో ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని చేపట్టామని పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారంలో ఈ ప?థకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. 27 మంది రైతుల పండ్ల తోటలకు ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్లను స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో 2.70 లక్షల మంది రైతులకు ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇదే కాకుండా అచ్చంపేట నియోజకవర్గంలో వచ్చే వంద రోజుల్లో విద్యుత్ మోటార్లను తొలగించి కేవలం సోలార్ ఆధారిత పంపు సెట్లు వందశాతం బిగించాలని అధికారులను - మిగతా2లో



## ఎయిర్‌పోర్టుల్లా రైల్వే స్టేషన్లు




- అమృత్ పథకంలో భాగంగా వరంగల్, కరీంనగర్, బేగంపేట స్టేషన్ల అభివృద్ధి
- అత్యంత అధునాతన వసతుల కల్పన.. ఒక్కో స్టేషన్‌కు రూ.25 కోట్ల వ్యయం
- ఎల్లుండి వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- వరంగల్ రైల్వేస్టేషన్ ఫొటోలను ఎక్స్‌లో షేర్ చేసిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

3

## 26 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ

- 10 వేల మంది దరఖాస్తు..
- ప్రయోగాత్మకంగా 3 గ్రామాల్లో మ్యాప్‌ల డిజిటలైజేషన్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



సూర్య హైదరాబాద్

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాప్ జతచేయడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా ఎంపికయ్యేవారికి ఈ నెల 26 నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకానికి సంబంధించి సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మందిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించి దరఖాస్తులు - మిగతా2లో

# 5 లక్షల మందికి యువవికాసం




- జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ
- నెలకు రూ.2 వేల కోట్లు ఖర్చుచేయనున్న ప్రభుత్వం
- 3 నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులొచ్చాయి.

సూర్య హైదరాబాద్

నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువవికాసం పథకం కింద తొలిఏడాది 5 లక్షల మందికి మంజూరుపత్రాలు జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీటిని పంపిణీ చేయాలని, 3 నెలల్లో నెలకు రూ.2 వేల కోట్లు చొప్పున ఖర్చుచేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని భావిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 25 నాటికి జిల్లా మంత్రుల అనుమతితో లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసేందుకు సంక్షేమశాఖలు సిద్ధమయ్యాయి. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులొచ్చాయి. లక్ష్యం మేరకు ఇందులో దాదాపు 5 లక్షల మంది యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. - మిగతా2లో



## ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం!

- అవగాహన లేమి.. ఏమీకాదులే అనే ధోరణి..
- జాగ్రత్తల పాటింపు.. నిబంధనల అమలుపై కానరాని శ్రద్ధ

సూర్య హైదరాబాద్

ప్రమాదాల నుంచి ప్రమాదాలలోకి అన్నట్లుగా తయారైంది రాజధానిలో పరిస్థితి. పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్న ఘటనలు వరుసగా జరుగుతున్నా ప్రభుత్వ శాఖల్లో చురుకు పుట్టడంలేదు... ప్రజల్లోనూ అవగాహన పెరగడంలేదు. ఎప్పటికైనా ముప్పు - మిగతా2లో

## కేంద్రానికే కాళేశ్వరం పరీక్షల బాధ్యత

### లేఖ రాసిన రాష్ట్ర నీటి పారుదలశాఖ

హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భద్రతపై పరీక్షలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ - మిగతా2లో



## ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలపై శ్రద్ధ ఏదీ?

- అందాల పోటీలపైనే వారి దృష్టి
- సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే హోంశాఖ ఉంది..
- కేటీఆర్ విమర్శ



2

# నాడు బేడీలు.. నేడు వెలుగులు

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే కొత్తగా వచ్చిన ఐఏఎసను డిప్యుటేషన్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఈ పథకం లబ్ధిదారుల్లో డిగ్రీ చదివిన వారిని రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు శిక్షణ ఇచ్చేందుకు పంపించాలని, వారికి గౌరవ వేతనం కూడా ఇవ్వాలని అన్నారు. సోలార్ పంపుసెట్లను రైతులు బిగించుకోవాలంటే వారికి సాగు కోసమే కాకుండా సోలార్ విద్యుత్ అదనపు ఉత్పత్తి ద్వారా నెలకు రూ.5 వేల వరకు ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇందిర సౌర గిరి జలపథకాన్ని నల్లమల డిక్లరేషన్‌గా పేర్కొని.. ఈ పథకం కింద చేసే పనుల డిక్లరేషన్‌ను ఆవిష్కరించారు.

**వరి వేస్తే ఉరి అన్నారు..**

గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని చెప్పి.. ఫాంహౌస్‌లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేసుకొని క్వింటా రూ.4200కు విక్రయించారని సీఎం రేవంత్ అన్నారు. తాము మాత్రం సన్నవడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రైతులు గత వానాకాలంలో 1.56 కోట్ల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 1.35 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారని చెప్పారు. 16 నెలల కాలంలో వ్యవసాయానికి రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇందులో రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. ఒకప్పుడువర్సిటీల్లో, కాలేజీల్లో విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్లు వేయాలని ధర్నాలు చేసేవారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాత్రం వరుస నోటిఫికేషన్లకు ప్రిపేర్ కావడం సాధ్యం కాదంటూ నోటిఫికేషన్లను వాయిదా వేయాలని ఆందోళనలు చేసున్నారని తెలిపారు. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేట్‌లో మరో లక్ష ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్స్ చార్జీలు 200 శాతం కాంగ్రెస్ ప్రభుత్వమే పెంచిందన్నారు.

**చట్టాలుగా నినాదాలు: డిప్యూటీ సీఎం**

తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవానికి భూమి నినాదాన్ని ఇందిర సౌర గిరి జలవికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. జల్, జంగల్, జమీన్, భూమికోసం, భుక్తికోసం, దోపిడీ విముక్తి కోసం పోరాటం వంటి నినాదాలు చట్టాలుగా మారాలంటే రాష్ట్రంలో 20 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండాలన్నారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువవికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా రూ.1000 కోట్లు మంజూరు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లు రవి,



బలరాంనాయక్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**కొండారెడ్డిపల్లి ఆత్మీయ ఆలింగనం చేసుకుంది: రేవంత్**

బిడ్డకు తల్లి స్వాగతం పలికినట్టు.. కొండారెడ్డిపల్లి తనను ఆత్మీయంగా ఆలింగనం చేసుకుందని సీఎం రేవంత్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. "నా ఊరు, నా వాళ్ల మధ్యకు ఎప్పుడు వెళ్లినా అనిర్వచనీయ అనుభూతే. ఊరి పొలిమేరల్లో హనుమంతుడి ఆశీస్సులు ఆ?ధ్యాత్మిక అనుభూతి" అని తెలిపారు. దీంతోపాటు, "ఇందిరమ్మ రాజ్యమంటే పేద గిరిజనుడికి భూమి ఇచ్చి.. సౌర విద్యుత్ ఇచ్చి.. ఆ భూమికి నీరు ఇచ్చి.. పంటకు పైసలిచ్చి.. పండిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకోవడం. నిన్న పోడు భూములిచ్చిన చేతులతో.. నేడు ఉచిత సోలార్ పంపు సెట్లు ఇచ్చే ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని నా సొంత గడ్డపై అచ్చంపేటలో ప్రారంభించాను" అంటూ సీఎం మరో పోస్టు చేశారు. తనతోపాటు తన గ్రామానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

**కొండారెడ్డిపల్లిలో ఆంజనేయస్వామికి సీఎం ప్రత్యేక పూజలు**

కల్వకుర్తి: మాచారంలో బహిరంగ సభ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్వగ్రామమైన నాగర్‌కర్నూలు జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి వచ్చారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీమణి గీత, మనుమడు, కుటుంబ సభ్యులతో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి , స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉన్నారు.

**సోషల్ మీడియాలో దుష్ప్రచారం..**

కొందరు కడుపు నిండా విషం పెట్టుకొని.. ధనబలంతో సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. కానీ, వివిధ పథకాల లబ్ధిదారులకు తాను గుర్తుంటే చాలునని, ఆ సన్నాసులు తనకు లెక్కకాదని అన్నారు. నిత్యావసరాల ధరల నియంత్రణలో, శాంతిభద్రత పరిరక్షణలో, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, పన్ను వసూళ్లలో తెలంగాణ నంబర్‌వన్ స్థానంలో ఉందంటూ కేంద్రమే ప్రకటించిందని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎంతో మంది ప్రధానులయ్యారని, కానీ.. 50 ఏళ్ల తరువాత కూడా ప్రతీ పేదవాడి గుండెల్లో ఇందిర ఉన్నారని రేవంత్ అన్నారు. పహల్గాం దాడి అనంతర పరిణామాల్లో ప్రధానిగా ఇందిర ఉంటే నిటారుగా నిలబడి పాక్‌ను తుత్తునియలు చేసేవారని అందరూ అంటున్నారని వ్యాఖ్యానించారు. ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాచారం గ్రామానికి చెందిన చెంచు లబ్ధిదారులతో సీఎం మాట్లాడారు.

# ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం!

-మొదటిపేజీ తరువాయి

తప్పదని తెలిసినా భవన నిర్మాణాల్లో అడ్డగోలుగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆమ్యామ్యాలతో మిన్నకుండిపోతున్నారు. ఉల్లంఘనలు జరుగుతున్న అన్ని భవనాల్లో ప్రమాదం జరగకపోవచ్చు. కానీ ఒక్కదాన్లో ప్రమాదం జరిగినా తీవ్రత ఎలా ఉంటుందో ఆదివారం నాటి గుల్జార్‌హౌజ్ వద్ద జరిగిన ఉదంతం అద్దంపడుతుంది. నిర్మాణ నిబంధనలు ఏర్పాటు చేయకముందు నిర్మించిన భవనమే అయినప్పటికీ కనీస ప్రమాణాలు పాటించకుండా 77 గజాల జీం2 భవనంలో అడ్డగోలుగా ఏసీలు ఏర్పాటు చేయడం.. ఆ కుటుంబంలోని మూడు తరాలను కబళించి వేసింది.

**అడుగడుగునా ఉల్లంఘనలే**

ప్రమాదాలను నివారించే లక్ష్యంతోనే భవన నిర్మాణ నిబంధనలు అమల్లోకి తెచ్చారు. నిర్మాణం చేపట్టేముందు స్థానిక సంస్థల నుంచి అనుమతి తీసుకోవాలి. ఇందుకోసం ముందుగా ఇంటి నిర్మాణ ప్లాన్‌ను సమర్పించాలి. అది నిబంధనలకు లోబడి ఉంటేనే అనుమతి ఇస్తారు. స్థల విస్తీర్ణం, ఎన్ని అంతస్తులు, ఎంత వైశాల్యంలో నిర్మిస్తున్నారు అనే వివరాలు ఈ ప్లాన్‌లో ఉంటాయి. 50 చదరపు గజాలలోపు స్థలంలో ఒక అంతస్తు మాత్రమే నిర్మించాల్సి ఉన్నా.. మాదాపూర్ సిద్దిఖినగర్‌లో ఏకంగా నాలుగు అంతస్తులు, దానిపై ఒక పెంట్‌హౌస్ నిర్మించారు. దీనిపై చుట్టుపక్కల వారు ఫిర్యాదులు చేసినా యంత్రాంగం పట్టించుకోలేదు. గత నవంబరులో దీని పక్కన మరో నిర్మాణం చేపట్టేందుకు పునాదులు తీస్తుండగా ఈ భవనం ఒకపక్కకు ఒరిగిపోవడంతో బండారం బయటపడింది. అప్పటికప్పుడు అధికారులు ఆ అక్రమ భవనంలో ఉన్న 50 మందిని ఖాళీ చేయించి, కూలగొట్టారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఏటా 12 వేల నిర్మాణాలకు అనుమతులు ఇస్తుంటారు. ఇందులో సగానికిపైగా నిర్మాణాల్లో ఏదోఒక ఉల్లంఘన ఉంటుందంటే అతిశయోక్తికాదు. భవన విస్తీర్ణం వీలైనంత ఎక్కువగా ఉండాలన్న ఉద్దేశంతో చుట్టూ ఖాళీ (సెట్‌బ్యాక్) వదలకుండా కడుతుంటారు. దాంతో పక్కపక్క భవనాలు కలిసిపోయినట్లు ఉంటాయి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తప్పించుకునే అవకాశమే ఉండదు. అగ్నిప్రమాదం జరిగితే ఇక అంతే సంగతి. ఆదివారం నాటి ప్రమాదంలో జరిగింది ఇదే. ప్రమాదం జరిగిన ఇల్లు దాదాపు 120 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆ ఇంట్లో ఇప్పటి అవసరాలకు తగ్గట్టుగా 14 ఏసీలు అమర్చారు. అప్పట్లో వేసిన విద్యుత్తు వైర్లు అంత లోడ్ తట్టుకోలేవని తెలిసినా ఏమీకాదులే అన్న నిర్లక్ష్యం ఇప్పుడు 17 ప్రాణాలు పోవడానికి కారణమైంది. 2023 మార్చి10న సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్సు ఐదో అంతస్తులో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగి ఊపిరాడక ఆరుగురు చిరుద్యోగులు మరణించారు. అగ్నిప్రమాదం జరిగితే అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లేందుకు ఉద్దేశించిన వెలుపలి మెట్ల మార్గాన్ని వ్యర్థాలతో నింపేశారు. దీంతో సిబ్బంది బయటపడలేకపోయారు. ఇలాంటి ఉదాహరణలు హైదరాబాద్‌లో ఎన్నోఉన్నాయి. ఒక్కో ఉదంతం ఒక్కో తరహా ఉల్లంఘనకి, నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నాయి. ఇందులో అధికారుల పాత్ర, ప్రజలు చేస్తున్న తప్పులూ ఉన్నాయి. ఏమీ కాదులే అన్న నిర్లక్ష్య ధోరణే ప్రాణాంతకమవుతోంది.

**స్వీయ అప్రమత్తతే శ్రీరామరక్ష**

ఇల్లు కట్టుకునేటప్పుడో, అద్దె ఇంట్లోకి దిగేటప్పుడో అది ఎంత సురక్షితమో ఎవరికివారు స్వీయ తనిఖీ చేసుకోవాలి. ప్రమాదం జరిగితే తప్పించుకునే మార్గం ఉందో, లేదో చూసుకోవాలి. ఈ రోజుల్లో ప్రతిఇంట్లో రెండు, మూడు ఏసీలతోపాటు ఫ్రిడ్జ్, వాషింగ్‌మిషన్, ఒవెన్, కంప్యూటర్లు వంటివి మామూలయ్యాయి. ఎప్పుడో నిర్మించిన ఇళ్లల్లోని విద్యుత్తు తీగలు అంత లోడ్ మోస్తాయో, లేదో తనిఖీ చేయించుకోవాలి. అపార్టుమెంట్లలో ఉండేవారు తప్పనిసరిగా అత్యవసర మార్గాలు, నీటిని వెదజల్లే స్ప్రింక్లర్లు ఉన్నాయో, లేవో చూసుకోవాలి. దుకాణాల మీద నిర్మించే నివాస సముదాయాలు ప్రమాదం అన్న సంగతి గుర్తుంచుకోవాలి.

# ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలపై శ్రద్ధ ఏదీ?

చార్మినార్/రాజేంద్రనగర్

అగ్నిప్రమాద నివారణ చర్యలపై నిర్లక్ష్యం వద్దని, భవిష్యత్తులో ఒక్క ప్రాణం కూడా పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ గుల్జార్‌హౌజ్ చౌరస్తాలో అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని సోమవారం మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, మహమూద్‌అలీ, ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితర నేతలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాప సూచకంగా గుల్జార్‌హౌజ్‌లో వ్యాపారులు షాపులు మూసివేసి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అగ్ని ప్రమాద ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మృత్యువాతపడిన ఘటన మనసును కలచివేసిందన్నారు. "అంబులెన్సులో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, అగ్నిమాపక శకటంలో నీళ్లు ఉంటే ప్రాణనష్టం చాలావరకు తగ్గేది. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ, ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం పెడితే బాగుంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే హెూంశాఖ ఉంది.. ఆయన ఘటనా స్థలానికి చేరుకొని బాధ్యతాయుతంగా రక్షణ చర్యలు పర్యవేక్షిస్తే బాగుండేది. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబసభ్యులను అత్తాపూర్‌లోని వారి నివాసంలో కేటీఆర్ కలిసి పరామర్శించారు. వారితో మాట్లాడి అగ్నిప్రమాద ఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు. సహాయం చేయడంలో ప్రభుత్వ



యంత్రాంగం విఫలమైందని కుటుంబసభ్యులు కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. ఫైర్ ఇంజిన్‌లో నీళ్ల, అంబులెన్సులో ఆక్సిజన్ లేవన్నారు.

## 5 లక్షల మందికి 'యువవికాసం'

-మొదటిపేజీ తరువాయి

యూనిట్ కేటగిరీలవారీగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం అంచనా వేసింది. రూ.లక్ష లోపు రుణాల కోసం నిర్దేశించిన లక్ష్యం కన్నా దరఖాస్తులు తక్కువగా, రూ.1–2 లక్షలు, రూ.2–4 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాలకు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించింది. ఉదాహరణకు ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.2–4 లక్షల విలువైన యూనిట్లు 20 వేలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే.. దాదాపు 3.24 లక్షల మంది పోటీపడుతున్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీల్లో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి కమిటీలు పనిచేస్తున్నాయి.

**అనర్హు లకు అడ్డుకట్ట..**

దరఖాస్తుదారుల్లో అనర్హులను తొలగించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఒకసారి సంక్షేమ కార్పొరేషన్ పరిధిలో లబ్ధి పొందినవారు ఐదేళ్లపాటు మరోసారి రుణం పొందేందుకు అనర్హులవుతారు. సంక్షేమ కార్పొరేషన్ల వద్ద ఉన్న డేటాబేస్‌తో దరఖాస్తులను పరిశీలించి అనర్హులను తొలగిస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ డేటాబేస్‌తో పరిశీలించి, సరైన ఖాతాలు ఇచ్చారా.. లేదా.. పరిశీలిస్తున్నారు. మండలాలు, జిల్లాలు, మున్సిపాలిటీలు, నగరపాలికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల జనాభా ఆధారంగా యూనిట్ల ఖరారుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కుటుంబానికి ఒక్కరికే స్వయంఉపాధి పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## 26 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ

-మొదటిపేజీ తరువాయి

ఆహ్వానించగా ఈ నెల 17వ తేదీ వరకు 10,031 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎంపికైనవారికి హైదరాబాద్ గచ్చిబౌలిలోని తెలంగాణ సర్వే ట్రైనింగ్ అకాడమీలో 2 నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, భూవివాదాలను పరిష్కరించాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

**భూమి పటాల డిజిటలైజేషన్**

గ్రామ భూమి పటాలను డిజిటలైజ్ చేసే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రిమోట్‌సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టీజీఆర్ఏసీ) సహకారంతో సర్వే రికార్డుల (మ్యాప్‌ల) డిజిటలైజేషన్ చేపడుతున్నట్లు వివరించారు. ప్రయోగాత్మకంగా నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల, జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని తక్కళ్లపల్లి, ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ మ్యాప్‌లు సిద్ధమైతే ఎక్కడినుంచైనా ఆన్‌లైన్‌లో సులభంగా వాటిని చూసుకునే వెసులుబాటు లభిస్తుందని, సాధారణ (మాన్యువల్) పద్ధతి కన్నా వేగంగా, తక్కువ ఖర్చుతో కచ్చితమైన సమాచారం పొందడానికి వీలుంటుందని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ ద్వారా భూక్షేత్రాల పరిమాణం, ఆకృతి తదితర వివరాలు కచ్చితంగా పొందవచ్చని, ప్రభుత్వసేవల్లో పారదర్శకత పెరగడంతోపాటు మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతమవుతుందని వివరించారు. డిజిటల్ రూపంలో మ్యాప్‌లను భద్రపరచడం ద్వారా వాటిని నిల్వచేయడం, కాలానుగుణంగా అప్‌డేట్ చేయడానికి వీలుంటుందని పేర్కొన్నారు.

**ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇందిరమ్మ ఇళ్ల పనులు ఆగవు..**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఆగవని.. పనులు పూర్తయిన మేరకు ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం అధికారులతో ఆయన వర్చువల్‌గా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇళ్లను మంజూరు చేయగా.. ఇంతవరకు 20,104 గ్రౌండింగ్ అయ్యాయన్నారు. ఇందులో 5,140 బేస్‌మెంట్, 300 గోడల నిర్మాణం వరకు మరో పది ఇళ్లు శ్లాబ్‌ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. సోమవారం మరో రూ.16.07 కోట్లు విడుదల చేశామన్నారు. నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామన్నారు. రానున్న వానాకాలం దృష్ట్యా వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## రేపు భారీ వర్షాలు!

హైదరాబాద్/ధారూరు


ఈసారి ఎండాకాలం వానాకాలాన్ని తలపించింది. పొద్దంతా ఎండలు కాసినా సాయంత్రానికి వర్షాలు పడ్డాయి. కొద్ది రోజులుగా ఎండ తీవ్రత కంటే ఈదురుగాలులతో కూడిన వానలే ఎక్కువ కురిశాయి. మంగళవారం కొన్నిచోట్ల.. బు?ధవారం చాలాచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మేడ్చల్, మెదక్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ములుగు.. మొత్తం 11 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశముందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది. మంగళవారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది. ఇటు నైరుతి రుతుపవనాల విస్తరణకు అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో వాతావరణం అనుకూలంగా మారింది. దీంతో దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమరిన్ ప్రాంతం, దక్షిణ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. వచ్చే రెండు రోజుల్లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయని వాతావరణశాఖ తెలిపింది. ఇక నారాయణపేట జిల్లా మక్తల్‌లో సోమవారం అత్యధికంగా 7.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవ్వగా, నిర్మల్ జిల్లా బీరెల్లిలో 41.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయింది. వడదెబ్బ తగిలి ఖమ్మం జిల్లా చింతకాని మండల వనరుల కేంద్రంలో పనిచేసే విద్యాశాఖ కాంట్రాక్టు ఉద్యోగి కవికొండల శ్రీనివాస వెంకటకృష్ణారావు (57), వైరా మునిసిపాలిటీలో రేకుల ముత్తమ్మ(49) మృతి చెందారు.

**మండు వేసవిలో నిండుగా వాగు..**

భారీ వర్షానికి వికారాబాద్ జిల్లా ధారూరు మండలంలోని ధర్మాపూర్ వాగు మండు వేసవిలోనూ ఉరకలెత్తింది. మండలంలోని పలు గ్రామాల్లో తాజాగా కురిసిన వానలతో ధర్మాపూర్ వాగులోకి వరద నీరు భారీగా చేరటంతో సాయంత్రం నుంచి ఉధృతంగా ప్రవహించింది.

## కేంద్రానికే కాళేశ్వరం పరీక్షల బాధ్యత

-మొదటిపేజీ తరువాయి



(ఎన్‌డీఎసఏ) నిపుణుల కమిటీ సిఫారసులకనుగుణంగా భూ సాంకేతిక (జియో టెక్నికల్), భూ భౌతిక (జియో ఫిజికల్) పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఢిల్లీలోని సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ (సీఎసఎంఆర్ఎస్– ఢిల్లీ)కు, పుణెలోని కేంద్ర విద్యుత్, నీటి పరిశోధనా సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస)లకు రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ అధికారులు లేఖ రాశారు. మేడిగడ్డలో పరీక్షల కోసం సీఎసఎంఆర్ఎసకు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరీక్షలకు సీడబ్ల్యూపీఆర్ఎస్) లను కోరారు. ఈ పరీక్షల నిర్వహణకు ఎంత ఖర్చవుతుందో తెలియచేస్తే వెనువెంటనే నిధులు ఇస్తామని పేర్కొన్నారు. బ్యారేజీలపై పరీక్షలు, అధ్యయనాల నివేదికల ఆధారంగా వాటి పునరుద్ధరణ / మరమ్మత్తు ప్రణాళికలకు కేంద్ర జల వనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఆమోదం తీసుకోవాలని ఎన్‌డీఎసఏ దిశా నిర్దేశం చేసిన నేపథ్యంలో పరీక్షల నిర్వహణ బాధ్యత కూడా కేంద్ర సంస్థలకే తెలంగాణ నీటి పారుదలశాఖ అప్పగించింది

# శరణార్థులపై.. సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ఢిల్లీ

శ్రీలంక శరణార్థుల అంశానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. శ్రీలంక శరణార్థులు పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు.. ప్రపంచంలోని నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ ధర్మశాల కాదని స్పష్టం చేసింది. శ్రీలంక శరణార్థుల పిటిషన్‌పై సోమవారం(మే 19 వ తేదీ) విచారించిన ధర్మాసనం... విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రపంచంలోని నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ ధర్మశాల కాదని స్పష్టం చేసింది. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు భారత్ ఆతిథ్యం ఇవ్వాలా? భారత్‌లో 140 కోట్ల మంది జనాభా ఉన్నారు. అన్ని ప్రాంతాల నుండి వచ్చే విదేశీ పౌరులకు ఆతిథ్యం ఇచ్చేందుకు ధర్మశాల కాదు. వెంటనే దేశంలోని శరణార్థులు దేశం విడిచి వెళ్లాలని జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యానించారు. కేసు పూర్వాపరాల్ని పరిశీలిస్తే.. శ్రీలంకలో ప్రత్యేక తమిళ ఈలమ్ కోసం పోరాడిన నిషేధిత తీవ్రవాద సంస్థ ఎల్టీటీఈ సానుభూతి పరుడైన శ్రీలంక జాతీయుడైన పిటిషనర్ మరో ఇద్దరు నిందితులతో కలిసి దేశంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో 2015లో ఆధారాలతో పోలీసులు అరెస్ట్ చేశారు. 2018లో పిటిషనర్‌ను దోషిగా పరిగణలోకి తీసుకున్న న్యాయ స్థానం 2018లో చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ)కింద పది సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది. జైలు శిక్ష కొనసాగుతున్న సమయంలో 2022లోమద్రాస్ హైకోర్టు అతని శిక్షను ఏడు సంవత్సరాలకు తగ్గించడమే కాకుండా, శిక్ష పూర్తయ్యాక వెంటనే భారత్ నుండి వెళ్లాలని, ఇక్కడ ఉండకూడదనే సూచించింది. మద్రాస్ ఇచ్చిన నాటి తీర్పుతో పిటిషనర్ మరికొద్ది రోజుల్లో దేశం విడిచి వెళ్లాల్సి ఉంది.

**మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ**

కానీ తాను, భారత్‌ను విడిచి శ్రీలంకకు వెళ్లలేనని, తనని ఇక్కడే ఉండేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మద్రాస్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టు జస్టిస్ దీపాంకర్ దత్తా, కృష్ణన్ వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం(మే19) విచారణ చేపట్టింది.



**భారత్ ధర్మశాల కాదు**

విచారణ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ ధర్మశాల కాదు. శరణార్థులకు ఇక్కడ ఆతిథ్యం ఇవ్వలేం. వెంటనే శరణార్థులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. మద్రాస్‌కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

**'మీకు ఇక్కడ స్థిరపడేందుకు ఎలాంటి హక్కు ఉంది?'**

అనంతరం, పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టులో తన వాదనలు వినిపించారు. పిటిషనర్ శ్రీలంక జాతీయుడు. శ్రీలంక నుంచి భారత్‌కు వీసాతో వచ్చాడు. తన దేశంలో ప్రాణ భయముందని అన్నారు. పిటిషనర్ మూడేళ్లపాటు జైలు కస్టడీలో ఉన్నారని, ఆ సమయంలో అతని దేశం నుంచి పంపించేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదని ప్ర?స్తావించారు. పిటిషనర్ తరుపు న్యాయవాది వాదనలపై సుప్రీం జస్టిస్ దీపాంకర్ దత్తా..'మీకు ఇక్కడ స్థిరపడేందుకు ఎలాంటి హక్కు ఉంది?' అని ప్రశ్నించారు.

**భారత్ కాకుండా వేరే దేశంలో స్థిరపడండి**

అందుకు.. పిటిషనర్ న్యాయవాది స్పందిస్తూ.. 'అతను శరణార్థి. అతని భార్య, పిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని ప్రకటించారు. పిటిషనర్ శ్రీలంకకు వెళితే తనకు ప్రాణ హాని ఉందన్న పిటిషనర్ అభ్యర్థనపై జస్టిస్ దీపాంకర్ దత్తా మాట్లాడుతూ.. పిటిషనర్‌కు తన దేశంలో ప్రాణ భయం ఉందని అన్నారు కదా.. భారత్‌యేతర దేశంలో స్థిరపడండి' అని వ్యాఖ్యానించారు.

**సారీ.. దేశం విడిచి వెళ్లాల్సిందే**

అదే సమయంలో పిటిషనర్ 2009లో శ్రీలంక యుద్ధంలో ఎల్‌టిటి సభ్యుడిగా పాల్గొన్నట్లు చెప్పారు. అందువల్ల తాను శ్రీలంకకు వెళితే మళ్లీ అరెస్ట్ అవ్వడంతో పాటు, తన ప్రాణానికి అపాయం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. తన భార్య ఆరోగ్యపరమైన కారణాలతో బాధపడుతుండగా, తన కుమారుడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. చివరిగా ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు.. జైలు శిక్ష పూర్తయిన తర్వాత దేశం విడిచి వెళ్లాలన్న మద్రాస్ హైకోర్టు తీర్పును సమర్థించింది. శ్రీలంకకు వెళ్లే అవసరం లేకుండా భారత్‌లో స్థిరపడేందుకు అవకాశం ఇవ్వాలని పిటిషనర్ అభ్యర్థనను సున్నితంగా తిరస్కరించింది.

# బెంగళూరులో భారీ వర్షం.. కర్ణాటక అతలాకుతలం

**బెంగళూరు:** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజులు పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరోవైపు.. రెండు రోజులుగా కర్నాటకలో భారీ వర్షం కురుస్తోంది. ఆదివారం బెంగళూరు నగరంలో ఈ సీజన్‌లోనే అతిపెద్ద వర్ష పాతం నమోదైంది. దీంతో, రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఈ క్రమంలో సహాయక చర్యలను పరిశీలించేందుకు వరద నీటిలోనే ఎమ్మెల్యే జేసీబీపై వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా వర్షం (%త్ఖుఅఅ%) కురవడంతో వరదలు వచ్చాయి. మాన్యత టెక్ పార్క్, హంపీనగర, కాటన్ పేట్, అంజనాపుర, బాగలకుంటె, జక్కూరు, హొరమావు, శెట్టిహళ్లి, విశ్వేశ్వరపురా, విద్యాపీఠ, హెమ్మిగెపురా, సిల్క్ బోర్డులో ప్రాంతాలు నీట మునిగాయి. బెంగళూరు రూరల్, కోలార్, చిక్కబళ్లాపూర్, రామనగర, మైసూరు, హాసన్, తుమకూరు మరియు ఇతర జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. యలహంక, కేఆర్‌పురం, ఇతర ప్రాంతాల్లో నీరు ఇళ్లలోకి చేరడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే బస్వరావు సహాయక చర్యలను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోకి జేసీబీపై వెళ్లారు. స్థానికులను పరామర్శించి.. వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

22 జిల్లాలకు ఎల్లో అలర్ట్..



బెంగళూరు సహా 22 జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' ప్రకటించింది. మే 22 వరకు ఉడిపి, బెలగావి, ధారవాడ, గడగ్, హావేరి ప్రాంతాల్లో 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దాదాపు వారం రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు ప్రయాణించవద్దని సూచించింది.

# జన్‌సురాజ్ పార్టీ తొలి అధ్యక్షుడిని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్

**పాట్నా:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ తమ పార్టీ తొలి జాతీయ అధ్యక్షుడిని సోమవారంనాడు ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ మాజీ ఎంపీ ఉదయ్ సింగ్ ను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పూర్తి స్థాయిలో జన్ సురాజ్ పార్టీ అడుగుపెడుతున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక నియామకం చేశారు. పూర్ణియాకు రెండు సార్లు ఎంపీగా పని చేసిన ఉదయ్ సింగ్ 2019లో బీజేపీని వదిలిపెట్టి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పప్పూ యాదవ్‌కు సపోర్ట్ చేశారు. ప్రశాంత్ కిషోర్ గత ఏడాది అక్టోబర్ 2న 'సున్ సురాజ్' పార్టీని ప్రారంభించారు. పూర్తి స్థాయి అధ్యక్షుడు లేకుండానే పార్టీని ప్రారంభించిన ఆయన... పార్టీలో తాను ఎలాంటి పదవుల్లోనూ ఉండటం లేదని స్పష్టం చేశారు. పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ ఐపీఎస్ అధికారి మనోజ్ భారతిని నియమించారు. కాగా, జన్‌సురాజ్ పార్టీ గత ఏడాది బీహార్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఒక్కటీ గెలుచుకులేకపోయింది. డిపాజిట్ సైతం కోల్పోయింది. ఉప ఎన్నికలు జరిగిన నాలుగు అసెంబ్లీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది.



ఇమామ్‌గంజ్ నియోజకవర్గాన్ని తిరిగి నిలబెట్టుకోగా, తరారి, రామ్‌గఢ్, బెలగంజ్ నియోజకవర్గాలను ఇండియా కూటమి నుంచి తమ ఖాతాలోకి వేసుకుంది. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ మాసాల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## టర్కీ సంస్థ సెక్యురిటీ క్లియరెన్స్ పునరుద్ధరణకు కేంద్రం నిరాకరణ

న్యూఢిల్లీ

సెక్యూరిటీ క్లియరెన్స్‌ను రద్దు చేస్తూ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ టర్నీ సంస్థ సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, దాని అనుబంధ సెలెబి ఢిల్లీ కార్గో టెర్మినల్ మేనేజిమెంట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వేసిన పిటిషన్లపై సోమవారంనాడు ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. సెలిబి చేసిన విజ్ఞప్తితో కేంద్రం విభేదించింది. జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు హైకోర్టుకు తెలిపింది. ప్రస్తుత పరిస్థితిలో సెక్యురిటీ క్లియరెన్స్‌ను పునరుద్ధరించలేమని వివరించింది.
భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలో టర్కీ దేశం బహిరంగంగా పాకిస్తాన్‌కు మద్దతిచ్చింది. ఈ క్రమంలోనే బ్యూరో ఆఫ్ సెక్యూరిటీ అండ్ సివిల్ ఏవియేషన్ భారతదేశంలోని 9 ప్రధాన విమానాశ్రయాలకు సేవలందిస్తున్న గ్రౌండ్ హ్యాండ్లింగ్, కార్గో సర్వీసెస్ ప్రొవైడర్ అయిన సెలెబికి సెక్యూరిటీ నిర్వహణ అనుమతిని రద్దు చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా.. భద్రతా అనుమతిని రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. దీనిని గత శుక్రవారంనాడు సెలెబి ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. అస్పష్టమైన జాతీయ భద్రతా సమస్యలను ఉదహరించినట్టు పేర్కొంది. ఆ నిర్ణయాన్ని పక్కనపెట్టాలని హైకోర్టును కోరింది. కాగా, జస్టిస్ సచిన్ దత్తా ముందు సోమవారంనాడు ఈ పిటిషన్లపై విచారణ జరిగింది. జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదన వినిపించారు. పిటిషనర్ కంపెనీల సేవలను కొనసాగించడం వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ప్రమాదకరంగా పరిణమించే అవకాశాలున్నాయని అన్నారు. "ఇది జాతీయ భద్రతా సమస్య. బీసీఏఎస్ ఆదేశాలు దీనినే ప్రతిబింబిస్తాయి" అని మెహతా వాదించారు. సెలిబి సంస్థల తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గి తన వాదన వినిపిస్తూ, కంపెనీల్లో టర్కీ షేర్‌హోల్డింగ్‌కు సంబంధించి ప్రజలు అనుకుంటున్న దాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారే కానీ, ఇది సహేతుకం కాదని అన్నారు. 17 ఏళ్లుగా ఈ కంపెనీలు భారత్‌లో సేవలందిస్తున్నాయని, 14,000 మంది పనిచేస్తున్నారని చెప్పారు. వివరణ ఇచ్చుకునే అవకాశం కూడా అనుమతులు రద్దు చేశారని వాదించారు. ఇరుపక్షాల వాదన విన్న జస్టిస్ దత్తా తదుపరి విచారణను మే 21వ తేదీకి వాయిదా వేశారు.

## ఎయిర్‌పోర్టుల్లా రైల్వే స్టేషన్లు

గిర్మాజీపేట/కరీంనగర్

రాష్ట్రంలో విమానాశ్రయాలను తలపించేలా ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన మూడు ప్రధాన రైల్వే స్టేషన్లు ప్రారంభానికి సిద్ధమయ్యాయి. అధునాతన సౌకర్యాలు, కళ్లు చెదిరే ఎలివేషన్లతో చేపట్టిన నిర్మాణాలు ఆవిష్కరణకు అడుగు దూరంలో ఉన్నాయి. అమృత్ భారత్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లను ఆధునీకరించింది. ఆయా స్టేషన్లలో అత్యాధునిక వసతులను కల్పించింది. 12 మీటర్ల విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు, సరికొత్త టికెట్ కౌంటర్లు, స్నానాల గదులతో వాష్ రూమ్‌లు, టీవీలు, వైఫై, ఆకట్టుకునేలా రూపొందించిన స్టేషన్ ముఖ ద్వారాలు, కనువిందు చేసే వెయిటింగ్ హాళ్లతో ఈ స్టేషన్లను అభివృద్ధి చేసింది. ప్రధాని మోదీ గురువారం వర్చువల్‌గా ప్రారంభించబోయే 103 రైల్వే స్టేషన్లలో ఈ మూడు స్టేషన్లు కూడా ఉన్నాయి. గత ఏడాది ఫిబ్రవరిలో వరంగల్ స్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. కాకతీయుల కళా వైభవం ఉట్టిపడేలా రూ.25.41 కోట్లతో ఈ స్టేషన్‌ను తీర్చిదిద్దారు. ఎత్తైన శిలా స్థంభాలపై ఉన్న గజ రాజులు ప్రయాణికులకు స్వాగతం పలుకుతున్నట్లుగా స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన శిల్పాలు ఆకట్టుకుంటున్నాయి. ప్లాట్ ఫాం గోడపై కాకతీయుల చిత్రాలను అందంగా వేశారు. స్టేషన్ ఆవరణలో పచ్చదనం ఉండేలా ల్యాండ్ స్కేపింగ్ చేశారు. స్టేషన్ ముందు కుడివైపు ఎలక్ట్రిక్ వాహనాల కోసం బ్యాటరీ స్వాపింగ్ పాయింట్ నిర్మించారు. గతఏడాది ఆగస్టు 6న కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను ప్రధాన మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. కరీంనగర్ నుంచి దక్షిణ మధ్య రైల్వేకు గూడ్స్ రవాణాతో రూ.కోట్ల ఆదాయం వస్తోంది. ప్రయాణికుల రద్దీ పెరగడంతో కరీంనగర్‌లో రెండు, మూడు ప్లాట్ ఫాంలను కొత్తగా నిర్మించారు. ప్రస్తుతం ఉన్న స్టేషన్ భవనం పక్కనే మరో భవనాన్ని కట్టారు. రైల్వే స్టేషన్‌కు ఏర్పాటు చేసిన ఎలివేషన్, ఎల్ఈడీ లైట్లు ఆకట్టుకుంటున్నాయి. స్టేషన్ ముందు అతి పెద్ద జాతీయ జెండా, కనువిందు చేసేలా ల్యాండ్ స్కేపింగ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ రూ.25.85కోట్లతో చేపడుతున్న పనులు దాదాపు పూర్తయ్యాయి. గతఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ బేగంపేట స్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జంటనగరాల్లో ముఖ్యమైన స్టేషన్లలో ఒకటైన ఈ స్టేషన్‌ను రూ.26.55 కోట్లతో ఆధునీకరించారు. వినూత్నంగా రూపొందించిన స్టేషన్ ఆర్కిటెక్చర్, పాల పిట్టలు స్వాగతం పలుకుతున్నట్టుగా ఉన్న ముఖద్వారం, స్టేషన్ ముందున్న ల్యాండ్ స్కేపింగ్ ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. సోమవారం ఈ స్టేషన్‌ను సందర్శించిన దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్.. అభివృద్ధి పనులను మీడియాకు వివరించారు.

**అశ్వినీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి పోస్టులు**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా వరంగల్ రైల్వేస్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు ముంగింపు దశకు చేరుకున్నాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఆధునీకరించిన వరంగల్ రైల్వే స్టేషన్ చిత్రాలను ఆయన సోమవారం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. గతేడాది ఫిబ్రవరిలో వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని, ఈ ఏడాది మే నాటికి పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల కల్పన, సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద వరంగల్ రైల్వేస్టేషన్‌లో చేపట్టిన పనులు ముగింపు దశలో ఉన్నాయని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## మేం పాక్‌కు ముందే చెప్పలేదు

**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల పాక్ అప్రమత్తం అయ్యిందని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చామని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపినట్లు పేర్కొంది. కానీ దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జైశంకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పింది. భాజపా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టింది. రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ.. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను ఆ పార్టీ ఉటంకించింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా.. భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం చెప్పినట్లు లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నట్లు భాజపా తెలిపింది. జైశంకర్ విదేశాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆయనపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడింది. పీఐబీ (ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) సైతం కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి ఈ ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో పేర్కొంది.



రాహుల్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని..పాక్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలా చేయడం వల్ల దాయాది దేశం ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆరోపించారు.

# బహుప్రాయోజితాలు.. తేనెటీగలు




భూమి మీద బతికే హక్కు మానవులకు ఎంత ఉందో, మిగతా జీవులకు కూడా అంతే ఉంది. మనిషి తన కోసమే జీవిస్తాడు. కానీ మిగతా జీవరాశులు అవి జీవిస్తూ సహచర ప్రాణులకు జీవనాధారంగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని జీవులు ప్రత్యేకించి, తమ కోసం కాకుండా మానవులకు మిక్కిలి ఉపయోగార్థమే జీవిస్తాయి. అలాంటి వాటిల్లో ముఖ్యమైనవి తేనెటీగలు. వాటిని కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రకృతి వరప్రసాదాల్లో తేనె ఒకటి. ఎలాంటి కల్తీకి లోనుకానిది, బలవర్ధక ఆహారం కూడా. స్వచ్ఛ మైన తేనె ఆరోగ్య ప్రదాయిని. తేనె వాడకం ఈ నాటిది కాదు. అనాది నుంచి కూడా వాడుకలో ఉంది. శిలాయుగం చివర్లోనే అడవి తేనె సేకరణ జరిగిందని చెప్పడానికి ఆధారాలున్నాయి. సుమారు పది వేల సంవత్సరాల మొదలు, యాభై వేల సంవత్సరాల ముందునుంచి తేనె మాధుర్యాన్ని చవి చూస్తూ ఉన్నారని చెప్పవచ్చు. స్పెయిన్‌లోని వలెన్సియా అనే ప్రాంతంలోని గుహలో అడవి తేనె వేటకు సంబంధించిన చిత్రాలున్నాయి. ఇవి 8 వేల సంవత్సరాల నాటివని చారిత్రకులు నిర్ధారించారు కూడా. తేనెలో కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, జింక్, సల్ఫర్, సోడియం, సిలికాన్ వంటి ఖనిజ లవణాలు, థైమీన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, పాంటోథెనిక్ యాసిడ్, నికోటెనిక్ యాసిడ్... లాంటి విటమిన్లూ పుప్పొడి ద్వారా చేరిన ప్రోటీన్లూ అమైనోఆమ్లాలూ ఎంజైములూ ఉంటాయి. తేనె సంపూర్ణ పోషక పదార్థమని, తిరుగులేని ఔషధ గుణాలు కలిగి ఉన్నదని తెలుసుకున్నాక దాని వాడకం అధికమైంది. తేనెలో నాలుగు రకాలు ఉన్నాయి – పట్టు తేనె, పుట్ట తేనె, కర్ర తేనె, తొర్ర తేనె. పట్టు తేనె ఈగలు పెద్దవిగా ఉండి, సాధారణంగా చెట్ల కొమ్మలకు, నగరాల్లో ఇళ్ళ పై కప్పులకు తెరలను నిర్మించుకుంటాయి. పుట్ట తేనె ఈగలు అడవుల్లో తమ తెరను గుహల్లోను, చీమల పుట్టల్లోనుబీ కర్ర తేనె ఈగలు చిన్నవిగా ఉండి చెట్ల కొమ్మలకు తమ చిన్న తెరను నిర్మించు కుంటాయి. తొర్ర తేనె ఈగలు అడవుల్లో చెట్ల తొర్రల్లో నిర్మించు కుంటాయి. పట్టు తేనె రుచికి కొద్ది వగరుగా ఉంటుంది. మిగిలిన మూడు రకాల తేనెలు తీపిగా ఉంటాయి. తేనె రకాల్లో పుట్ట తేనె శ్రేష్టమని చాలా మంది భావిస్తారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లోవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. జీవావరణ వ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తించడమే ఈ రోజు యొక్క ఉద్దేశం. తేనెటీగలు ఆర్థికపరంగా మానవులకు సహాయ పడుతున్న ఉత్పాదక కీటకాలు. ఇవి పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెపట్టులో ఉంచి తేనెగా మారుస్తాయి. ఇవి సంతానోత్పత్తి కోసం తేనెపట్టును ఏర్పరచు కొంటాయి. తేనెటీగలు సాధారణంగా ఒక రాతికిగాని, భవనాలకు, చెట్టుకు తేనెపట్టును నిర్మిస్తాయి. ఒక్కొక్క తేనెతెట్టులో దాదాపు 50వేల తేనెటీగలు ఉండొచ్చు. ఒక్కొక్క తేనెపట్టులో మైనంతో చేసిన షడ్భుజాకారపు కక్ష్యలు అనేకం ఉంటాయి. రెండు రకాలుగా: 1. తేనెను, పుప్పొడి రేణువులను నిల్వ ఉంచేవి. 2. పిండ సంరక్షణకు ఉపయోగపడేవి. ఇవికాక రాణీ ఈగ కోసం పెద్ద కక్ష్య ఒకటి ఉంటుంది. తేనెటీగ ఆహారం దాచుకునే ఒక పద్దతే తేనె తయారయ్యే ప్రక్రియ. మొదట తేనెటీగల పువ్వుల నుంచి మకరందాన్ని తాగుతుంది. తర్వాత ఆ మకరందాన్ని తన తో పాటు తేనెసంచిలో మోసుకుని తీసుకు వస్తుంది. ఈ సంచి తేనెటీగల కడుపులో జీర్ణశయానికి వెలుపల ఉంటుంది. ముందుగా తేనెటీగ కడుపులో ఉన్నప్పుడే మకరందం తేనెగా మారుతుంది. మకరందంలో ఉండే చక్కెర పదార్థానికి రసాయనిక చర్య జరిగిన తర్వాత మధువులో ఉండే నీరు పూర్తిగా తీయ బడుతుంది. తేనెతుట్టెకు ఉన్న ద్వారాల వేడి లోపలికి ప్రవేశించడంతో ఈ నీరు పూర్తిగా అవిరైపోతుంది. దీని వల్ల తేనె చాలా కాలం నిల్వ ఉంటుంది. తేనెటీగ తేనెతుట్టెలో మకరందాన్ని తేనెగా మార్చుకుని దాచు కుంటుంది. ఒక్కోసారి తేనెటీగలకు పువ్వుల మకరందం లభించి నప్పుడు రకరకాల పురుగుల నుంచి చెట్ల నుంచి తియ్యటి ద్రవాలను సేకరిస్తుంటాయి. ఒక్క తేనెతుట్టె ఏర్పడడానికి కొన్నివందల తేనెటీగలు వేలసార్లు అటు ఇటు తిరుగు తుంటాయి. ఆహారం కోసం తేనెటీగలు ఎంతో కష్టపడు తుంటాయి. తేనెతుట్టె లోంచి తేనెను తీయడానికి రకరకాల పద్దతులను అనుసరి స్తుంటారు. తేనె పూర్తిగా పువ్వులపై ఆధారపడి ఉంటుంది. పువ్వులు ఎక్కువగా పూసేచోటే తేనె తుట్టెలు కనిపిస్తుంటాయి. తేనెకు మన ఆహార పదార్థాలలో ప్రాధాన్యత ఎంతో ఉంది. తేనెలో విటమిన్‌లు, ఎంజైమ్‌లు, ప్రోటీన్స్, ఆసిడ్, చక్కెర మొదలైనవి ఉన్నాయి. మకరందాన్ని బట్టి తేనె రంగు ఆధారపడి ఉంటుంది.పరాగ సంపర్క ప్రక్రియ మనం తినే పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలకు దోహదం చేస్తుంది. చెట్ల మొక్కల పుప్పొడి కణాలను ఒక మొక్క నుండి మరొక మొక్కకు రవాణా చేయడానికి తేనెటీగలు సహాయ పడతాయి. ఒక తేనెటీగ ఒకే పువ్వు మీద కూర్చున్నప్పుడు, పుప్పొడి కణాలు దాని పాదాలకు, రెక్కలకు అంటు కుంటాయి. అది మరొక మొక్కకు ఎగిరినప్పుడు, పుప్పొడి కణాలు ఆ మొక్కలోకి వెళ్లి దానిని సారవంతం చేస్తాయి, దీనివల్ల పండ్లు మరియు విత్తనాలు ఏర్పడతాయి. తేనెటీగలు వ్యవసాయానికి కూడా ఇతోధిక సహకారం అందిస్తు న్నాయి. ప్రపంచ వ్యవసాయం లో 70 శాతం కీటకాలు – పురుగులపై ఆధారపడి ఉన్నాయి. తేనెటీగ ఎలాంటి వ్యాధికారక బాక్టీరియా లేదా వైరస్ ను వదలదు. నేడు తేనెటీగల లాంటి చిరు కీటకాలు వివిధ కారణాల వల్ల ప్రాణాలు విడుస్తున్నాయి. రసాయనాల వాడకం, కాలుష్యం, ముఖ్యంగా నెట్వర్క్ ల లాంటి మరెన్నో కారణాలతో మానవుని విపత్కర వింత చర్యలకు బలి అవు తున్నాయి. క్రమేపీ కనుమరుగై పోతున్నాయి.... మనం తినే వంద రకాల ఆహార పదార్థాల్లో సుమారు డెబ్బైపదార్థాలు కేవలం తేనెటీగల వల్ల కలిగే మొక్కల పరాగ సంపర్కం వల్లే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రాణాన్ని ప్రసాదించే చిరు జీవులను మన చేతులారా మనమే నాశనం చేసుకోడం బాధాకరం. తేనెటీగలు, తుమ్మెదలు, తూనీగలు తదితర కీటకాలను 'పాలినేటర్స్' అని అంటాము.. పొలాల్లో ఉపయోగించే హానికార రసాయనాలు, వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, కరువు, కీటకాల నివాసాలను రూపుమాపడం తదితర కారణాల వల్ల పాలినేటర్స్ అనూహ్య స్థాయిలో మత్యువాత పడుతున్నాయని కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా,. పొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహద పడుతుంది. తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుం డడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా భావిస్తారు. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి. రైతులు అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలను పొలంలో లేదా ఇంటివద్ద పెట్టెలలో పెంచవచ్చు.

# తాత్త్వీక కవిత్వానికి మార్గదర్శి



తెలుగు సాహిత్యంలో తాత్విక భావనలకు, మానవీయ విలువలకు ఒక మౌలిక రూపాన్ని ఇచ్చిన మహాకవి అబ్బూరి రామకృష్ణారావు (మే 20, 1896 – ఏప్రిల్ 30, 1979). కవిగా, పండితుడిగా, విమర్శకుడిగా, నాటక కర్తగా, గ్రంథాలయ శాస్త్రవేత్తగా, ఆచార్యుడిగా ఎన్నో రంగాల్లో ఆయన రచనా సామర్థ్యం వెలిసింది. ఆధునిక ఆంధ్ర సాహిత్య నిర్మాణానికి ఆయన పునాది వేశారు. గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావులతో కలసి అబ్బూరిని ఆధునిక తెలుగు కవిత్వ త్రయంగా పరిగణిస్తారు. సంప్రదాయ భావనల్ని ఆధునిక విశ్లేషణతో కలిపి, తాత్విక అంశాలను కవిత్వంలో కలపడం ఆయన ప్రత్యేకత. అబ్బూరి రామకృష్ణారావు గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని అనంతవరం గ్రామంలో 1896 మే 20న జన్మించారు. ఆయన తండ్రి లక్ష్మీనరసింహ శాస్త్రి ఒక సంస్కృత పండితుడు. చిన్నతనం లోనే తిరుపతి వెంకట కవులతో పరిచయం ఏర్పడింది. మైసూరు సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసం చేసి, అక్కడ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మతో స్నేహితుడయ్యారు. తెలుగు, సంస్కృత భాషలలో పటిమతో పాటు ఇంగ్లీషు మీద కూడా మంచి పట్టు సంపాదించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు భాషాధ్యాపకుడిగా, అనంతరం లైబ్రేరియన్‌గా, విద్యా సంస్కర్తగా సేవలందించారు. ఆయన నాటక రంగంలో కూడా విశేషంగా పాల్గొన్నారు. నాటక రచయితగానే కాకుండా, నటుడిగా, ప్రయోక్తగా కూడా ఆయన సారథ్యం వహించారు. అభ్యుదయ రాజకీయ ఆలోచనలకు అబ్బూరి దగ్గరగా ఉన్నారు. మానవతా వాదాన్ని ఆయన రచనల్లో స్థిరంగా నిలిపారు. భారతీయ మానవతా భావనలకే కాక, మైఖేల్ బకునిన్, ఎం.ఎన్.రాయ్ వంటి అభ్యుదయ వాదుల ఆలోచనలూ ఆయన రచనల మీద ప్రభావం చూపాయి. ఎం.ఎన్.రాయ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలుండడం వల్ల ఆయన రచనల్లో సామాజిక విశ్లేషణ గాఢంగా కనిపిస్తుంది. తెలుగు కవిత్వానికి అబ్బూరి రామకృష్ణారావు చేసిన సేవ విశిష్టమైనది. తాత్వికతతో కూడిన భావ కవిత్వాన్ని ఆయన ప్రచురించారు. నన్నయ నాటి అక్కరలలోని కవిత్వ పద్ధతులకు కొత్త దారి చూపుతూ, నూతన ఛందస్సులు, భిన్న శైలులను ఆవిష్కరించారు. ఆయన పదాల లోతు, సంస్కృత శైలి గాంభీర్యంతో కూడిన కవిత్వం తెలుగు పాఠకులపై లోతైన ప్రభావాన్ని చూపింది. "జీవిత ధ్యానం", "మార్గదర్శి", "దీపిక" వంటి కవితా సంపుటులు తాత్విక భావ జాలానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలిచాయి. భావ వ్యక్తీకరణలో ఆయన ప్రఖ్యాతి పొందిన "ఊహా గానము – పూర్వప్రేమ" పద్య గీతాలు, "మల్లికాంబ" వంటి ఖండ కావ్యాలు, "నదీ సుందరి" వంటి నాటకాలు, "మంగళ సూత్రం" వంటి కథా రచనలు తెలుగు సాహిత్యంలో విలక్షణ స్థానాన్ని సంపాదించు కున్నాయి. "సూర్యరాజు చెప్పిన కథలు", "కల్పనా కథలు", "ఎర్రగన్నేరు", "మేఘా లేఖ్యములు" వంటి రచనలు అబ్బూరి భావ పరిపక్వతను నిబద్దతతో కలిపిన మిశ్రమంగా నిలుస్తాయి. విమర్శనా రచనలలో ఆయన ప్రవేశం సాహిత్య విశ్లేషణకు కొత్త లోతు అందించింది. కవిత్వాన్ని కేవలం హృదయ స్పందనగా కాక, తాత్వికమైన, మానవీయమైన స్పందనగా అర్థం చేసుకోవడంలో ఆయన విమర్శన శైలికి ప్రత్యేకత ఉంది. అభ్యుదయ రచయితల సంఘ నిర్మాణంలో, వారి మానిఫెస్టో రూపకల్పనలో అబ్బూరి కీలకంగా వ్యవహరించారు. శ్రీశ్రీ వంటి ఎందరో కవులు అబ్బూరి ప్రభావాన్ని గురువుగా పేర్కొన్నారు. సాహిత్య సంస్థల కార్యకలాపాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్ర సాహిత్య అకాడమీ, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా, తెలుగు సాహిత్య పరిషత్తు నాయకులుగా సేవలందించారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు విశేషమైనవి. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కూడా ఆయన మేధో సంపద విద్యార్థులకు ప్రసాదించారు. తాత్వికత, విమర్శ, నాటక, కవితా రంగాలలో అందించిన బహుముఖ సేవల వల్ల ఆయన తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. 1979 ఏప్రిల్ 30న అబ్బూరి రామకృష్ణారావు కన్నుమూశారు. కానీ ఆయన రచనల కాంతి ఇంకా తెలుగు భావజాలాన్ని అలంకరిస్తూనే ఉంది. భావ ప్రకాశనకు గంభీరతను జోడించిన వారి రచనలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. అబ్బూరి రామకృష్ణారావు వ్యక్తిత్వం, రచనా వైవిధ్యం, తాత్విక దృక్పథం తెలుగు సాహిత్యానికి అపూర్వమైన కానుక. ఆయన వారసత్వం భావ ప్రపంచానికి మాత్రమే కాదుసామాజికంగా కూడా దారి నిర్దేశకంగా నిలిచినదే.

## రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కి వినతి పత్రం అందజేసిన

**డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ కురుమ**

**వినాయక్ నగర్ రహదారి గుంతల మయం – డీసీకి నివేదిక**



**గండిపేట్ : సూర్య ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి నిర్వహిస్తున్న అధికారులకు మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తీ ప్రధాన రహదారి బిటి రోడ్డు కొంత మేరకు గుంతల మయంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది అట్టి రోడ్డుని ఇంటి నంబర్ 8–5–5/26 నుండి 8–5–5/113 దాదాపు గ (25) మీటర్ల వరకు మరమ్మత్తులు చేసి వినాయక్ నగర్ రహదారిని బాగు చేయవలసిందిగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ కురుమ కోరారు. అదేవిధంగా స్ట్రీట్ లైట్ మరమ్మతులు చేయలేని కారణంగా అంధకారంలో వినాయక నగర్ బస్తిలో దొంగలు పడి ఇళ్ల లోని సామాగ్రిని దోచుకెళ్తున్నారు కాబట్టి స్ట్రీట్ లైట్ మరమ్మతులు చేయించగలరని కోరుకుంటున్నాము అదేవిధంగా కొన్నిచోట్ల సీసీ గాని బిటి గాని రోడ్డు లేక వినాయక్ నగర్ ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు అని అన్నారు. దయచేసి అధికారులు వినాయక్ నగర్ బస్తీ నీ ఒకసారి సందర్శించాల్సిందిగా మనవి చేసుకుంటున్నాముఅన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తీ నివాసితులం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా మా సమస్యలను మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.అని అన్నారు. వినాయక్ నగర్ బస్తీలోని ప్రధాన బిటుమెన్ రహదారి ఇంటి నంబర్ 8–5–5/26 నుండి 8–5–5/113 వరకు దాదాపు 25 మీటర్ల మేర గుంతల మయం కాగా, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దయచేసి ఈ రహదారిని త్వరితగతిన మరమ్మతులు చేయించి, జన ప్రయాణానికి అనుకూలంగా మార్చవలసినదిగా మనవి చేశారు . అదేవిధంగా, వీధి దీపాలు పాడవడం వలన రాత్రి సమయంలో చీకటి అలుముకుంటోంది. దాంతో దొంగతనాలు జరుగుతున్న ఘటనలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కావున వీధి దీపాల మరమ్మతులు తక్షణమే చేపట్టగలరు. ఇంకా, కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్డు లేదా బిటి రోడ్డు లేకపోవడం వలన నివాసితులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున మీరు స్వయంగా వినాయక్ నగర్ బస్తిని సందర్శించి పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో నోముల రాము యాదవ్, యూత్ అధ్యక్షులు రాఘు యాదవ్, చిరంజీవి. అశోక్ కుమార్, నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ దళిత నేతలకు దళిత రత్న పురస్కారాలు





**గండి పేట్ : సూర్య ప్రతినిధి** సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన దళిత రత్న అవార్డుల మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహనీయుల జయంతి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబడింది. రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన విశిష్ట దళిత నాయకులకు ఈ అవార్డులు అందజేయబడ్డాయి. అవార్డులను రాష్ట్ర ఎమ్.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు ఇటిక రాజు మాదిగ, జాతీయ నాయకులు వనం నర్సింహ మాదిగ, సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ గార్లు అందజేశారు. అవార్డులు అందుకున్న ప్రముఖులలో పోయిల మోహన్ రావు, టి.ఆర్. శ్రీరాములు మాదిగ, గోల్కొండ రాజు కుమార్ మాదిగ, జాలిగం జనార్దన్ మాదిగ, పలుగుచెరువు మహేష్ మాదిగ, ఎడ్లకాడి సూర్యం మాదిగ, ఎన్. వెంకటేష్ మాదిగ, వీర్లపల్లి నవీన్ మాదిగ, యంజాల కిషోర్ మాదిగ, భోజల చంద్రయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## సూది లేకుండానే రక్త పరీక్ష

**హైదరాబాద్ :** భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఎ ఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్ లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దిన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫోటోప్లెథిస్మోగ్రఫీ ద్వారా మొబైల్ లో ఫేస్ స్కానింగ్ ద్వారా 20 నుండి 30 సెకన్లలోనే టెస్టులు పూర్తవుతాయి.ఈ పరీక్ష విధానాన్ని మొదట నిలోఫర్ లోకి అందుబాటులోకి తెచ్చి నెక్ట్స్ మహారాష్ట్ర లో ప్రవేశపెడుతున్నాని సంస్త నిర్వాహకులు హరీష్ బిసం తెలిపారు. నిలోఫర్ లో పిల్లలకు , గర్భిణులకు ఇలాంటి టెస్టుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిలోఫర్ సూపరిడెంటెంట్ రవి కుమార్ అన్నారు.

## కలిసి చదివారు...
## కలిసే బ్లాస్టులు ప్లాన్ చేస్తున్నారు..

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. విజయనగరంలో ఉగ్రమూలాలు ఉండటం కలకలం రేపుతోంది. నిందితులు సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించారు. సిరాజ్, సమీర్‌తోపాటు టీమ్‌లో కర్నాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నారు. మొత్తం ఆరుగురు వ్యక్తులు టీంలో ఉండటంతో ఇన్‌స్టాగ్రామ్ గ్రూప్ క్రియేట్ చేసుకున్నారు. నిందితులు ఆరుగురు గ్యాంగ్ హైదరాబాద్‌లో 3 రోజులపాటు కలిసి ఉన్నారు.

# ఆదర్శ నేత,అవిశ్రాంత పోరాట యోధులు సుందరయ్యకు ఘన నివాళులు
## సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్





**తుర్కయంజాల్, సూర్య:** దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, సిపిఐఎం వ్యవస్థాపకులు, స్వాతంత్ర సమరయోధులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని తుర్కయంజాల్ సిపిఎం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన చిన్నతనంలోనే అంటరానితనం, కుల వివక్షత పైన పోరాటం చేసిన మానవతావాది అని అన్నారు. చదువుకునే రోజుల్లోనే స్వాతంత్ర పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప త్యాగశీలి అని అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా మనిషివేతులకు వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టి అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారని అన్నారు. తాను ప్రజాప్రతినిధిగా కొనసాగినంత కాలం అటు చట్టసభల్లో ఇటు బయట ప్రజల పక్షాన పోరాడిన నికార్సైన కమ్యూనిస్టు అని కొనియాడారు. అణువణువునా జాతీయభావాల నింపుకొన్న నిజమైన దేశభక్తి గల వ్యక్తని అన్నారు.నేడు ప్రపంచీకరణ పేరుతో జరిగే ఆర్థిక వలసవాదం దేశాన్ని కబళిస్తున్న ఈ సందర్భంలో సుందరయ్య లాంటి నేతల అవసరం మరింత అవసరమని అన్నారు బహుళ జాతి కంపెనీలు రైతుల భూములను ఆక్రమిస్తున్నప్పుడు విదేశీ పెట్టుబడులు కార్మికుల శ్రమను దోచుకుంటున్నప్పుడు ఆర్థిక శాసనాల పేరిట మానవ హక్కులు విడిచిపెడుతున్నప్పుడు సుందరయ్య జీవితం నేటి సమాజానికి ఎంతో బలం ఇస్తుందని ఎదురు తిరిగే తెగవనిస్తుందని అన్నారు ఈరోజు ప్రపంచీకరణలో నలిగిపోతున్న స్థానిక జీవన విధానాలకు మతోన్మాదంలో మగ్గుతున్న సామాజిక చైతన్యానికి సుందరయ్య ఆశయాలు లక్ష్యాలు స్ఫూర్తి దాయకమని అన్నారు. సుందరయ్య ఆశయ సాధన కోసం కమ్యూనిస్టులంతా కృషి చేయాలని, అప్పుడే సుందరయ్య కి నిజమైన నివాళులర్పించిన వారమవుతమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు కే అరుణ్ కుమార్, నాయకులు బి శంకరయ్య, ఏ మాధవరెడ్డి,ఆశీర్వాదం, అంజయ్య,కుమార్ యాకయ్య,నాంపల్లి శంకర్, పరమేష్, శేఖర్ రెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం





**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో జిల్లా యువజన,క్రీడల శాఖ, స్పోర్ట్స్ క్లబ్ నారాయణపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వేసవి క్రీడా శిక్షణ శిబిర%శీ%ను సహస్ర ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకాని శివప్రసాద్ సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా వారు పిల్లలకు అరటి పండ్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి పిల్లలు ఆరోగ్యం పై దృష్టి పెట్టడం ఆటలపై మక్కువ పెంచుకోవడం చిన్నతనం నుండే మంచి అలవాటులను అలవర్చుకోవడానికి వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని వీటిని నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ క్లబ్ నారాయణపూర్ ను వారు అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిలివేరు సైదులు, మార్నింగ్ వాకర్స్ శ్రావణ్, పత్రికా రిపోర్టర్ శికిల మెట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కి వినతి

**చౌటుప్పల్, సూర్య ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులు నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము 2009 లో ఎగిసిపడిన మహత్తర మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, అనేక పోరాట కార్యక్రమాలను తీసుకొని చౌటుప్పల్ కేంద్రంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించాము. చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో నిరాహారదీక్ష దీక్షలు, ఆమరణ నిరాహారదీక్షలతో పాటు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలలైనటువంటి హైవేపై ధర్నాలు, సడక్ బంద్, వంటావార్పు, మానవహారం, సకలజనుల సమ్మె మొదలైన కార్యక్రమాలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చేపట్టి, అనేక లాఠీచార్జిలను ఎదుర్కొన్నాము. ఈ సందర్భంగానే అనేక కేసులకు గురై, కొందరం రౌడీషీటర్ కేసులను కూడా ఎదుర్కొన్నాము. కేసుల ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జైలుకు వెళ్లిన మొట్టమొదటి విద్యార్థి జేఏసీ నాయకులంగా నిలిచామని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని, అందుకోసం ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లును నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం గడిచిపోయినా గాని, ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో అనేక అవమానాలకు, ఆర్థిక ఇబ్బందులకు గురై ఉద్యమాన్ని ముందుకు నడిపించాము. ఆ సమయంలో నమోదైన కేసులకు ఒక్కొక్కరం 10 నుండి 12 సం,, రాలు కేసుల చుట్టూ తిరిగడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని, మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా పూర్తిగా నష్టపోయామని అన్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం

1. ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలాన్ని ఇచ్చి, ఇల్లు నిర్మాణానికి 10 లక్షల రూ,,లను మంజూరు చేసేటట్లుగా, ఒక జి.%ూ% తీసుకురావాలి.
2. అదేవిధంగా అర్హత వున్న ఉద్యమకారులకు ఉద్యోగాలలో ఒక 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలి.
3. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇచ్చి అన్ని పథకాలలో రాయితీ కల్పించాలి.

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాటను అతి త్వరగా నెరవేర్చాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, కట్టెల లింగస్వామి, గుంటోజు ఆంజనేయ చారి, గరిశె మహేశ్, తదితరులున్నారు.



వినతిపత్రం

తేదీ - 19-05-2025

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి గారికి నమస్కరించివ్రాయునది ఏమనగా!

విషయం : తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం ఇచ్చుట గూర్చి.

అయ్యా

మేము అనగా 2009 - 2014 తెలంగాణ ఉద్యమకారులము. మేము 2009 లో ఎగిసిపడిన మహత్తర మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, అనేక పో రాట కార్యక్రమాలను తీసుకొని ముందుండి చౌటుప్పల్ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించాము. చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో నిరాహారదీక్ష దీక్షలు, ఆమరణ నిరాహారదీక్షలు, హైవేపైధర్నాలు , సడక్ బంద్, వంటావార్పు, మానవహారం, సకల జనుల సమ్మె మొదలైన కార్యక్రమాలను చౌటుప్పల్ పట్టణ
కేంద్రంలో చేపట్టి అనేక లాఠీచార్జీలను ఎదుర్కొన్నాము. ఈ సందార్భంగానే అనేక కేసులకు గురై, కొంధరం రౌడీషీటర్ కేసులను కూడా ఎధుర్కున్నాము. కేసుల ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జైలుకువెళ్లిన మొట్టమొదటి విద్యార్థి జేఏసీ నాయకులంగా నిలిచాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని, అంధుకోసం ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చింది.
ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం గడిచిపోయినా గాని, ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేధు.
ఉద్యమ సమయంలో అనేక అవమానాలకు, ఆర్థిక ఇబ్బందులకు గురై ఉద్యమాన్ని ముందుకు నడిపించాము. ఆ సమయంలో నమోదైన కేసులకు ఒక్కొక్కరం 10 నుండి 12 సం ,, రాలు కేసుల చుట్టూ తిరిగడం వలన ఆరోగ్యం ధెబ్బతిని, మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా పూర్తిగా నష్టపోయాము.
కావున ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ధృష్టిలో ఉంచుకొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం
1. ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలాన్ని ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూ,,లను మంజూరు చేసేటట్లుగా ఒక G.O తీసుకురావాలి.
2. అదేవిధంగా అర్హత వున్న ఉద్యమకారులకు ఉద్యోగాలలో ఒక 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలి.
3. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇచ్చి అన్నీ ప్రభుత్వ పథకాలలో రాయితీ కల్పించాలి.


తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాటను అతి త్వరగా నెరవేర్చాలని కోరుతున్నాము.

ఇట్లు
తెలంగాణ ఉద్యమకారులం
చౌటుప్పల్

19 MAY 2025

G. Anjaneyachary
(Garishe mahesh)

## గుజ్జ,మల్లారెడ్డిగూడెం టిడిపి గ్రామ శాఖలు ఎన్నిక



**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని గుజ్జా, మల్లారెడ్డిగూడెం గ్రామాలలో నారాయణపూర్ మండల అడ్ హక్ కమిటీ సభ్యులు శ్రీపతి రామ్ రెడ్డి, కుందారపు యాదయ్య ,అవ్వారి సుబ్బారావు, కొలను వేణుగోపాల్ రెడ్డి, మైల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. గుజ్జ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నర్రి నరసింహ, ఉపాధ్యక్షుడు ఎన్న సత్తిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎర్ర మహేష్ ,కార్యనిర్వాహక కార్యదర్శులు ఎర్ర లింగస్వామి ,ఎర్ర మల్లయ్య ,దోటి సుధాకర్ కార్యదర్శులు పోలోజు అంజయ్య ,బొల్లం నరసింహ, గోపరాజు శేఖర్ కోశాధికారి కుకుడాల గోవర్ధన్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. మల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కద్దాల స్వామి, ఉపాధ్యక్షుడు బొంగు రాజు, ప్రధాన కార్యదర్శి తోటకూరి పాండు, కార్యనిర్వాహక కార్యదర్శులు కొంపల్లి జంగయ్య, కొంపల్లి అశోక్, తోటకూరి శంకరయ్య, కార్యదర్శులు తండా జంగయ్య, కద్దాల గాలయ్య ,కొంపల్లి శ్రీను కోశాధికారి భారతరాజు అంజయ్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు రాపోలు నరసింహ, సీనియర్ నాయకులు బడుగు లక్ష్మయ్య విచ్చేసి నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీలను అభినందిస్తూ గ్రామాలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి పార్టీకి పూర్వ వైభవం తేవాలని సూచించారు.

## భారతీయ జనతా పార్టీ నూతన మండల కమిటీని ప్రకటించిన మండల పార్టీ అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్


**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి:** బీజేపీ జిల్లా శాఖ ఆదేశాలమేరకు సోమవారం సంస్థాన్ నారాయణపూర్ మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ నూతన మండల కమిటీని ప్రకటించడం జరిగింది ఉపాధ్యక్షులుగా: సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్,ఎలిజాల శ్రీను, సుర్వి వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శులుగా: బండమీది కిరణ్ ముదిరాజ్, చిలివేరు వెంకటేష్ కార్యదర్శులుగా: జక్కర్తి నర్సింహా ముదిరాజ్, నర్రి లక్ష్మీనర్సింహా, జర్పుల వినోద్ కుమార్, కోడూరు బీరయ్య కోశాధికారిగా: సూరపల్లి సరిత జవహర్ కార్యవర్గ సభ్యులుగా: ముక్కర్ల లింగస్వామి యాదవ్,సుర్వి గాలయ్య,చింతల గణేష్ గౌడ్,సామ వెంకట్ రెడ్డి,చిరగొని వెంకటేశం,గుండెపంగ బుచ్చమ్మ,పోలోజు చెన్నయ్య, మండలోజు పద్మాచారి,బూస ఝాన్సీ,కొర్ర సురేందర్ నాయక్,కొర్ర రాజేష్,అంతటి సురేష్ గౌడ్,ఆనందపు నాగరాజు,పసుల శివకుమార్ గౌడ్,మద్ది సంజీవ,కరంటోతు రమేష్ నాయక్,నకిరేకంటి నరసింహ,మెగావత్ మత్రు లను నియమించడం జరిగింది.

## నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రహీమ్ షరీఫ్



**సంస్థాన్ నారాయణపూర్,సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ఓనర్ జనగాం గ్రామానికి చెందిన బొంగు నవీన్ గౌడ్ నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది.డైరీ పార్లర్ ను కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ సందర్శించి హెరిటేజ్ లస్సీ కొనుగోలు చేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ లో లభించే పాలు, పెరుగు,లస్సీ మొదలైన పానీయాలు మంచి రుచితో పాటు నాన్యతమైనదవి అని అన్నారు.బొంగు నవీన్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు లాగ సాగాలి అని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,బొంగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్




**చౌటుప్పల్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన చిలువేరు నరసింహ– జంగమ్మ దంపతుల కుమారుడు సాయికుమార్ నిశ్చితార్థ కార్యక్రమం చౌటుప్పల్, ఎం.ఎస్ గార్డెన్స్ లో వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులనిద్దరినీ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి, కొండ గిరి గౌడ్, ఉప్పు కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సంస్థాన్ నారాయణపూర్,సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను జనగాం గ్రామానికి చెందిన బొంగు నవీన్ గౌడ్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,నోముల మాధవరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ ,బొంగు రమేష్,ప్రభుత్వ ఉపాధ్యాయులు బోద్రబోయిన నర్సింహ, దశరథ పాల్గొన్నారు.

# చౌటుప్పల కిరాణం అండ్ జనరల్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం







**నూతన అధ్యక్షులుగా కామిశెట్టి వెంకటేశం గుప్తా**

**ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగస్వామి గౌడ్**

**చౌటుప్పల్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల కిరాణం అండ్ జనరల్ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం కిరాణం అండ్ జనరల్ అసోసియేషన్ భవనములో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరాణం అండ్ జనరల్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా కామిశెట్టి వెంకటేశం గుప్తా, ఉపాధ్యక్షులుగా కైరంకొండ వెంకట నరసయ్య, ఊర కృష్ణమూర్తి గుప్తా, ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగస్వామి గౌడ్, కోశాధికారిగా తడకమల్ల శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గుత్తా సురేందర్ రెడ్డి, బి వీరోజి, సహాయ కార్యదర్శులుగా చల్లా మహేందర్ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్ గుప్తా, సంయుక్త కార్యదర్శిగా గోరంటి నరసింహారాజు, కార్యవర్గ సభ్యులుగా ఉప్పల కృష్ణ గుప్తా, ఎర్ర వెంకటేష్ గౌడ్, గట్టు సాయికిరణ్ గుప్తా, గుడుగుంట్ల వెంకటేష్, మంచికంటి శంకర్ గుప్తా, గౌరవ అధ్యక్షులుగా ఢిల్లీ శంకర్ రెడ్డి లు ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ సలహాదారులుగా వీసం చంద్రారెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గోశిక సత్యనారాయణ, గట్టు ప్రభాకర్ గుప్తా లు ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకారమునకు ముఖ్యఅతిథిగా చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాణ్యమైన సరుకులు అందజేస్తూ వినియోగదారుల ప్రశంసలకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... కిరాణా, నిత్యవసర వస్తువులు ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తూ సమాజానికి సేవ చేయడంలో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పురపాలక వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, బోయ దేవేందర్, కడారి కల్పన, సుర్వి నరసింహ, ఊడుగు మల్లేష్, మంచికంటి భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మత

**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య**

**40 వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డి జగదీష్**





**గండిపేట్ : సూర్య ప్రతినిధి** దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు డి జగదీష్. అన్నారు మండల కార్యదర్శి దప్పు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 40.వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సుందరయ్య జీవితం కేవలం ఒకే ప్రాంతాన్ని కాకుండా దక్షిణ భారతదేశమంతా కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరియు వ్యవసాయకార్మికులు కూలీలు రైతుల భూములు సమస్యలు ప్రజల సమస్యలు వారి జీవన విధానాలను మార్పు కొరకు సుందరయ్య ప్రజలందరినీ చైతన్యపర్చాడు అదే విధంగా దున్నే వాడికి భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని వందల ఎకరాలు పేదలకు పంచాడన్నాడు సుందరయ్య నెల్లూరు జిల్లాలోని అలాగానిపాడు లో జన్మించిన కామ్రేడ్స్ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించి ఉన్న భూమిని పేదలకు పంచి నిరాడంబరంగా తన యొక్క జీవితాన్ని పేద ప్రజల కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. 20 ఏళ్ల పాటు పార్లమెంటు అసెంబ్లీలలో నిరంతరం ప్రజలన సమస్యల పైన భారతదేశ అభివృద్ధి పైన అనర్గళంగా మాట్లాడితే రాజకీయ పార్టీలకు అతీతంగా నెహ్రూ లాంటి వ్యక్తులే ప్రశంసించిన గొప్ప వ్యక్తి అని వారు అన్నారు ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని వాటికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ఎర్రజెండా పార్టీల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే ప్రయత్నం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో నూతన వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతుకు భూమి లేకుండా చేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. అనేక సంవత్సరాల నుంచి పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని స్వతంత్ర కాలంలో సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మండల కమిటీ సభ్యులు. అశోక్.నాగేష్ గౌడ్. రఘు.పురుషోత్తం చారి.శామప్ప. కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# సారూ.... మా ఊరు పేరు మార్చండి

**ప్రభుత్వ రికార్డుల నుంచి దొంగల ధర్మారం పేరును తొలగించండి**

**పేరు చెప్పుకోవాలంటేనే బాధగా ఉంది**

**ధర్మారం పేరుగా మార్చాలంటూ గ్రామస్తుల విన్నపాలు**





**రాయికల్, సూర్య ప్రతినిధి:** కొన్ని ఊర్ల పేర్లు వింటేనే వినసొంపుగా ఉంటాయి. ఊరు పేరు చెప్పగానే అక్కడి ప్రజల జీవన విధానం, కట్టుబాట్లు, ఆచారాలు ఇట్టే తెలిసిపోతాయి. అయితే ఈ గ్రామం పేరు చెప్పగానే చెప్పుకోలేని బాధగా ఉంటోంది. ఆ గ్రామమే సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం దొంగల ధర్మారం. గ్రామానికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులన్నీ దొంగల ధర్మారం పేరిటనే జారీ అవుతున్నాయి. ఏదైన శుభకార్యాలకు వెళ్లినప్పుడు మీది ఏ ఊరు అని అడిగితే ఊరు చెప్పుకునేందుకు అవమానకరంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. పాలకులు గ్రామం పేరు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోతున్నారు.

**ఊరికి ఆ పేరు ఎలా వచ్చిందంటే**

అదొక మారుమూల గ్రామం. ఒకప్పుడు కరువుకు నిలయంగా ఉండేది. రవాణా సౌకర్యం ఉండేది కాదు. సైకిళ్లు, ఎండ్లబండ్లు వెళ్లేందుకు కనీసం రహదారులు లేని దుస్థితి. పేదరికంలో జీవనం గడిపేవారు. సొడు భూముల్లో వ్యవసాయం చేయలేక రైతులు ఆకలితో అలమటించే వారు. తినటానికి తిండి లేక కుటుంబాలు చిన్నాభిన్నం అయిన పరిస్థితి. కరువు కాటకాలు ఇక్కడి ప్రజలను మానసికంగా కుంగదీశాయి. వేరే మార్గం లేక తిండి కోసం ఇక్కడి ప్రజలు పరిసర గ్రామాల్లో చిన్న చిన్న దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. ఇలా ఆ ఊరుకి దొంగల ధర్మారం పేరు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. ఆ రోజుల్లో ఎక్కడ దొంగతనాలు జరిగినా దొంగల ధర్మారం గ్రామం వారే చేసినట్లుగా నానుడి ప్రచారంలో ఉంది.

**పేరు మార్చి గౌరవం కల్పించండి**

మా ఊరు పేరును గౌరవంగా చెప్పుకునేలా ధర్మారంగా మార్చాలి. మేము ఎక్కడికి వెళ్లినా గ్రామం పేరు చెప్పాలంటే ఇబ్బంది పడుతున్నాం. రెవెన్యూ రికార్డుల్లో ఇప్పటికీ దొంగల ధర్మారం గానే ఉంది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని గ్రామం పేరును మార్చాలి.

**ప్రభుత్వానికి వినతులు**

గతంలో గ్రామ సర్పంచ్ మాశెట్టి కనకమ్మ, ఎంపీటీసీ మాలోతు నాను నాయక్‌లు ప్రభుత్వ రికార్డుల నుంచి దొంగల ధర్మారం పేరును తొలగించాలని తీర్మానం చేశారు. రికార్డుల్లో ధర్మారం పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని అప్పటి పెద్దపెల్లి ఎంపీ సుగుణ కుమారి, అప్పటి ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు, అధికారులకు మొరపెట్టుకున్నారు. అయినా నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

## చెత్తను సంపదగా మార్చాలనే దిశగా ముందడుగు - కమీషనర్ పర్యటన









**గండి పేట్ : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర సోమవారం ఉదయం కొత్వాల్ గూడ లో ఉన్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రిసోర్స్ పార్క్ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ నగరంలోని ప్రతి ఇంటి నుంచి సేకరించబడుతున్న రోజువారీ చెత్తను శాస్త్రీయంగా వర్గీకరించి, పొడి చెత్తను రీసైకిల్ చేసి మళ్లీ ఉపయోగించగలిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తడి చెత్తను కంపోస్టుగా తయారుచేసి, అది మొక్కల పెరుగుదల కోసం సహజ ఎరువుగా వినియోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ముడిపడిన ఈ చర్యలు పట్టణ శుభ్రతకు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో శానిటరీ సిబ్బంది నరేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ చండూరు పట్టణ పూర్తి స్థాయి నూతన కమిటీ ఎన్నిక.



**చండూరు, సూర్య ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ ( బీజేపీ ) చండూరు పట్టణ పూర్తి స్థాయి నూతన కమిటీని ఆ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన సోమవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**కమిటీ వివరాలు :**

ఉపాధ్యక్షులుగా కోమటి ఓంకారం నేత, చెనగాని శేఖర్ గౌడ్, పల్లెగోని చంద్రమౌళి యాదవ్, పులకరం నాగరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులుగా భూతరాజు స్వామి రజక, సోమ శంకర్ ముదిరాజ్, కార్యదర్శులుగా భూతరాజు వేణు రజక, తిరందాసు సుధా శ్రీను నేత, ఇరిగి లక్ష్మయ్య మాదిగ, దాసోజు ఉపేంద్ర చారి,

**కోశాధికారిగా మంచుకొండ సాగర్ ,**

కార్యవర్గ సభ్యులుగా వీరమళ్ళ రాంశెట్టి, తలారి మల్లిఖార్జున్, బిజిలి సాలమ్మ, కటకం ధనలక్ష్మి, ముష్ఠిపల్లి జీవన్, కారింగు రాజు, కళ్ళెం మహేందర్ రెడ్డి, గంట వెంకన్న, మర్రి నరేష్, దోటి లింగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ... బీజేపీ చండూరు పట్టణ పూర్తి స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య

**సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**





భువనగిరి,సూర్య ప్రతినిధి : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. సాయుధ పోరాట యోధుడు మహామనిషి, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఉద్యమ కేంద్రమైన భువనగిరి జిల్లా ఆఫీసు నందు పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ తరఫున పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా ఆఫీస్ నందు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమంలో మరణించిన అమరవీరులకు పార్టీ ప్రస్థానంలో శత్రుముకల చేతుల్లో హత్యకు గురైన వీర యోధుల కుటుంబాలు సమకాలిన విప్లవ మార్గంలో జిల్లా స్థాయిలో పనిచేస్తూ భౌతికంగా దూరమైన కామ్రేడ్స్ కుటుంబాలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, అవ్వారు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సత్వరంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

**సిద్దిపేట :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 69 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.



# హైట్ విషయంలో చిన్నతనంలోనే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా..

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. హీరోలతో సమానంగా క్యారెక్టర్ ఉండే కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది తమ నటనతో ఎన్నో అవార్డ్స్ కూడా సొంతం చేసుకున్నారు. కొంతమంది హీరోయిన్స్ కెరీర్ బిగినింగ్ లోనే చాలెంజింగ్ పాత్రలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ చాలా మంది కంటెంట్ ఉన్న సినిమాలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. రీసెంట్ గా ఓ బ్యూటీ చేసిన రెండు సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. రీసెంట్ గా ఈ యంగ్ బ్యూటీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంది విజయాన్ని అందుకుంది. అయితే చాలా మంది హీరోయిన్స్ లానే తాను కూడా ఎన్నో అవమానాలు, తిరస్కరణలు ఎదుర్కొన్నా అని తెలిపింది. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? చేసిన రెండు సినిమాలతో భారీ హిట్ అందుకుంది ఈ అమ్మడు. తమిళ్ లో తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకుంది. అలాగే ఇప్పుడు తెలుగులోనూ డెబ్యూ సినిమాతో సాలిడ్ హిట్ కొట్టింది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది. వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫేవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్. ఆయన డ్యాన్స్‌కి పెద్ద ఫ్యాన్ అని తెలిపింది ఇవానా.ఖ



## 'సూర్య- వెంకీ అట్లూరి' కొత్త సినిమా ప్రారంభం

కోలీవుడ్ హీరో సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా పెట్టాలెక్కింది. సూర్యకు రెట్రో, వెంకీ అట్లూరికి లక్కీ భాస్కర్ చిత్రాలు మంచి విజయాన్ని ఇచ్చాయి. ఇప్పుడు వారిద్దరూ కలిసి ఒక ప్రాజెక్ట్‌ను తాజాగా ప్రారంభించారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. ఇందులో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. జీవీ ప్రకాశ్ సంగీతం అందించనున్నారు. హిట్ ఫిల్మ్ 'సార్' (2023) (తమిళంలో 'వాతి'), దుల్కర్ సల్మాన్‌తో 'లక్కీ భాస్కర్' సినిమాల కోసం ఇతర భాషలకు చెందిన హీరోలను ఎంపిక చేసుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి.. ఇప్పుడు మళ్లీ తమిళ హీరో సూర్యతో మరో సినిమా ప్లాన్ చేయడం విశేషం. త్వరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఈ సినిమా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ఆ టాలీవుడ్ హీరోయిన్‌తో విశాల్ పెళ్లి!

## ముహూర్తం కూడా ఫిక్స్!

కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ పెళ్లిపై మళ్లీ రూమర్లు గుప్పుమంటున్నాయి. త్వరలోనే ప్రముఖ హీరోయిన్ తో కలిసి అతను వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనున్నట్లు కోలీవుడ్ లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని, పెద్దలు కూడా అంగీకారం తెలిపారని ప్రచారం జరుగుతోంది. త్వరలోనే వీరు తమ పెళ్లిపై అధికారిక ప్రకటన వినిపిస్తారని పలు స్థానిక, ఆంగ్ల పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కాగా ఆ మధ్యన నడిగర్ సంఘం భవనం నిర్మించాకే తన పెళ్లి ఉంటుందని గతంలో విశాల్ ప్రకటించాడు. అందుకు తగ్గట్టుగానే ఇటీవలే నడిగర్ సంఘం బిల్డింగ్ నిర్మాణం కూడా పూర్తయింది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో విశాల్ తన పెళ్లి గురించి మాట్లాడాడు. త్వరలోనే పెళ్లి చేసుకుంటానన్నాడు. నాది ప్రేమ వివాహమేనని.. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తానని అభిమానులతో చెప్పాడు. ఈ క్రమంలో విశాల్ పెళ్లి వార్తలు మరోసారి గుప్పుమంటున్నాయి. అన్నట్లు ప్రచారంలో ఉన్నట్లు విశాల్ తో ప్రేమలో ఉన్న హీరోయిన్ మరోవరో కాదు కబాలి నటి సాయి ధన్సిక. వీరిద్దరూ వివాహం చేసుకోబోతున్నాడన్న వార్త నిజమేనని విశాల్ సన్నిహితులు కూడా చెబుతున్నారు. ఈ రూమర్లకు బలం చేకూరేలా సోమవారం (మే19) సాయంత్రం సాయి ధన్షిక నటించిన యోగి దా సినిమా కార్యక్రమానికి విశాల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నాడు. ఈ ఈవెంట్‌లోనే తనతో సాయి ధన్సిక వివాహ ప్రకటన ఉండొచ్చనే వార్తలొస్తున్నాయి. అంటే మరికొన్ని గంటల్లో దీనిపై ఓ క్లారిటీ రానుందన్నమాట. కాగా సాయి ధన్సిక కబాలి సినిమాతో వెండితెరకు పరిచయమైంది. అందులో రజనీకాంత్ కూతురిగా అద్భుతంగా నటించింది. ఆ తర్వాత తెలుగులో తెరకెక్కిన షికారు, అంతిమ తీర్పు, దక్షిణ వంటి చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది అందాల తార. ప్రస్తుతం కోలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో ఎక్కువగా నటిస్తోంది సాయి ధన్సిక.





# అనారోగ్యం బారిన పడ్డ టాలీవుడ్ హీరోయిన్

అప్పట్లో తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా చేసిన పూనమ్ కౌర్.. ప్రస్తుతం రాజకీయాలు అంటూ తిరుగుతోంది. ఇది కాకుండా ఎప్పుడో ఏదో ట్వీట్ వేస్తూ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తాను అనారోగ్య సమస్యతో బాధపడుతున్నానని, అందువల్లే ఇలా మారిపోయానని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ప్రైవేట్ ఈవెంట్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పూనమ్ కౌర్.. ఆయనకు ఓ బహుమతిని అందించింది. ఈ మేరకు ఓ ట్వీట్ చేసి.. తన హెల్త్ ప్రాబ్లమ్ గురించి కూడా బయటపెట్టింది. 'గత రెండు రోజులుగా ఫుడ్ ఎలర్జీతో బాధపడుతున్నాను. దీని వల్ల ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధి కూడా వచ్చింది. అందుకే శరీరం ఇలా ఉబ్బిపోయింది. యాంటీ బయోటిక్స్ కూడా వాడుతున్నా కదా. అందుకే ఇలా' ?అని పూనమ్ కౌర్ ట్విటర్ లో రాసుకొచ్చింది. పూనమ్ కౌర్ ఎప్పుడూ పవన్ కల్యాణ్, త్రివిక్రమ్ పై సెటైర్స్ వేస్తూ ట్వీట్స్ పెడుతూ ఉంటుంది. ఆ మధ్య మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లోనూ త్రివిక్రమ్ పై ఫిర్యాదు చేసింది. కానీ ఇదెక్కడ వరకు వచ్చిందో తెలీదు. ప్రస్తుతానికైతే పూనమ్.. నటిగా ఎలాంటి సినిమాలు చేయట్లేదు. కాకపోతే ?అప్పుడప్పుడు వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.